సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి-పోరుమామిళ్ల టౌన్

వాలంటీర్లు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వ సలహాదారు, పిఆర్ అండ్ ఆర్‌డి నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండల స్థాయిలో వాలంటీర్లకు జగనన్న సురక్షపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ తరువాత వాలంటీర్లు తమ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి అర్హులై ఉండి పథకాలు అందని వారిని గుర్తించాలన్నారు. వారి సమస్యలు తెలుసుకోవాలన్నారు. వారం తరువాత జగనన్న సురక్ష క్యాంపులో మండల స్థాయి అధికారులు ప్రతి సచివాలయంలో ఒక రోజు ఉంటారన్నారు. అందులో ఒకరోజు అక్కడికక్కడే సమస్యలు పరిష్కరిస్తారన్నారు. కార్యక్రమంలో రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, ఎంపిడిఒ, తహశీల్దార్, ఎంఇఒ, వాలంటీర్లు, బూత్ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖలో ఫెవికాల్ వీరులు

వైద్యఆరోగ్య శాఖ జోన్-4లో పలువురు ఫెవికాల్ వీరులు తిష్ట వేశారు. సిఫారసు లెటర్ల మాటున దశాబ్దాల తరబడి ఉన్నచోటనే పాతుకుపోయారు. ఆర్‌డి కార్యాలయం రికార్డుల నిర్వహణ చేయకపోవడంతోనే ఇటువంటి పరిస్థితి తలెత్తిందనే వాదన వినిపిస్తోంది. ఫలితంగా వందలాది మంది అర్హులైన ఉద్యోగులకు అన్యాయం చోటుచేసుకుంటోంది. పలుకుబడి కలిగిన ఉద్యోగులు ఏళ్ల తరబడి ఉన్నచోటనే పాతుకుపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శ పెద్దఎత్తున వినిపిస్తోంది. తాజాగా ఈ నెల 20, 21, 22వ తేదీల్లో ఆర్‌డి కార్యాలయ ఉన్నతాధికారులు చేపట్టిన బదిలీల్లోనైనా ఇటువంటి ఉద్యోగులను బదిలీ చేయాలని కోరుతూ పలువురు ఉద్యోగులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు.

20 ఏళ్లుగా రుయాలో పలువురు తిష్ట

స్పౌజ్ సర్టిఫికెట్ల పరిశీలనలో నిర్లక్ష్యం?!

గ్రామీణ ప్రాంత ఉద్యోగుల ఫిర్యాదులు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

వైద్యఆరోగ్య శాఖ జోన్-4 పరిధిలో 15 విభాగాలకు సంబంధించి నాలుగు పాత ఉమ్మడి జిల్లాల్లో సుమారు ఎనిమిది వేల మంది ఉద్యోగులు ఉన్నారు. కడప రీజనల్ డైరెక్టర్ ప్రాంతీయ కార్యాలయం ఈ నెల 20, 21, 22వ తేదీల్లో చేపట్టిన బదిలీలకు 700 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 30 శాతం నిబంధన కింద 525 మంది రెండేళ్ల రెక్వెస్ట్ బదిలీలు, ఐదేళ్ల కాలపరిమితి నిండిన ఉద్యోగుల పాలసీబద్ధ కింద బదిలీలకు అర్హులైనట్లు సమాచారం. ఉదాహరణకు తిరుపతి రుయా ఆస్పత్రిలో ఎనిమిది మంది సీనియర్ అసిస్టెంట్లు సుమారు 20 ఏళ్లుగా తిష్ట వేసుకుని కూర్చున్నారనే విమర్శ పెద్దఎత్తున వినిపిస్తోంది. వీరందరూ నాయకుల సిఫారసు లెటర్ల మాటున తిష్ట వేసుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఒకే చోట ఏళ్ల తరబడి ఉండడంతో కిందిస్థాయి ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటువంటి తరహాలో పలుకుబడిన కలిగిన ఉద్యోగులు పాతుకుపోవడంతో దశాబ్దాల తరబడి గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల్లో అసంతృప్తి పెల్లుబుకుతోంది. ఏళ్ల తరబడి సీనియారిటీ కలిగిన ఉద్యోగులు గ్రామీణ ప్రాంతాల్లోనే మగ్గిపోతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఇదేతరహాలో నకిలీ స్పౌజ్ సర్టిఫికెట్ల పేరుతో పలువురు ఉద్యోగులు సీనియారిటీ కలిగిన ఉద్యోగుల అవకాశాలకు గండి కొడుతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. మిగిలిన నాలుగు విభాగాల పరిధిలో వందలాది మంది ఉద్యోగులు ఫెవికాల్ తరహాలో పాతుకుపోయి ఉన్నారనే వాదన వినిపిస్తోంది. ఇప్పటికైనా ఆర్‌డి కార్యాలయ అధికారులు సిఫారసు లెటర్ల మాటున అర్హులైన ఉద్యోగులకు మొండిచేయి చూపించారు. సిఫారసు లెటర్లకు కలిగిన ఉద్యోగుల బదిలీ విషయంలో అర్హులైన ఉండి, సీనియారిటీ కలిగిన ఉద్యోగులు ఆమోదం పొందిన అనంతరం బదిలీ అంశాన్ని పరిశీలించాలని అవసరం ఎంతైనా ఉందనడంలో సందేహం లేదు. లేకపోతే దశాబ్దాల తరబడి అర్హత కలిగిన సీనియర్ ఉద్యోగులు గ్రామీణ ప్రాంతాల్లోనే మగ్గిపోవాల్సి వస్తోందనే అంశాన్ని గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బదిలీల కౌన్సెలింగ్‌కు హాజరైన వైద్య సిబ్బంది

సేవా దృక్పథంతో పనిచేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత (ఐసిడిఎస్)శాఖలో సిడిపిఒలు, సూపర్‌వైజర్ల సమన్వయంతో, సేవా దృక్పథంతో పని చేస్తేనే సమాజం ఆరోగ్యకరంగా ఉంటుందని కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని స్పందన హాలులో జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందుతున్న ప్రతి లబ్ధిదారు కుటుంబం కూడా అంగన్వాడీ సేవలను పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతివారమూ రెండు ప్రాజెక్టులను పర్యవేక్షించాలని పీడీని ఆదేశించారు. రోజూ మధ్యాహ్నం 3 గంటలకు జిల్లాలోని సిడిపిఒలు అందరితో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అంగన్వాడీ కేంద్రాల్లో బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీకి సంబంధించి రిపోర్టు తీసుకోవాలన్నారు. తమ పరిధిలోని సంక్షేమ వసతి గృహాల్లో బాలికల సమస్యలను తెలుసుకోవాలన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా అనిమిక్, బరువు తక్కువ పిల్లలకు పోషకాహారం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. జగనన్న చేయూత కార్యక్రమంలో ఐసిడిఎస్ శాఖకు సంబంధించి వచ్చే ప్రతి అభ్యర్థనను పెండింగ్ లో లేకుండా పూర్తిస్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో కేవలం బాలింతలకు, గర్భిణులకు, బాలబాలికలకు మాత్రమే కాకుండా మహిళలకు, వృద్ధులకు కూడా సేవలు సేవలు అందివ్వాలని సూచించారు. వారికి సరైన పౌష్టికాహారం, ప్రణాళిక ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహిస్తూ మహిళలు, బాలికలకు రక్త హీనత (అనీమిక్) సమస్యలు రాకుండా వైద్య శాఖ సిబ్బంది ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పర్యవేక్షించాలన్నారు. ఆధార్ సీడింగ్ పై స్పెషల్ ట్రైనింగ్ ఇవ్వాలన్నారు. మహిళలు, చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందినప్పుడే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. అందుకోసం సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయం, సేవాభావం, అంకిత భావంతో పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలి చేయకపోతే శాఖ పరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుంది అని చెప్పారు.వైఎస్ఆర్ జిల్లాను మాతృ మరణాలు లేని జిల్లాగా తీర్చిదిద్దడానికి వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్ సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టులలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మీ, సీడీపీవోలు, అంగన్వాడీ సూపవైజర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

వేతనాలు పెండింగ్‌లో పెట్టొద్దు : యుటిఎఫ్

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉపాధ్యాయుల సాధారణ బదిలీల్లో భాగంగా వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల జీతాలు ఆలస్యం కాకుండా చూడాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, ఉప ఖజానా శాఖ అధికారి వెంకటేశ్వర్లను కోరారు. బుధవారం డిటిఒకు ఆయన ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలు రేషనలైజేషన్ కారణంగా జిల్లాలో అనేక మంది ఉపాధ్యాయులు వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లారని పేర్కొన్నారు. వారందరూ జూన్ 10న తర్వాత కొత్త పాఠశాలల్లో చేరారని తెలిపారు. ఉపాధ్యాయుల జీతాలు పది రోజులకు పాత పాఠశాలలో, మిగిలిన రోజులకు కొత్త పాఠశాలలో చేసుకోవాలని నిబంధన విధించడం సరికాదని చెప్పారు. పాత పాఠశాలలో పది రోజులకు సంబంధించి నాన్ డ్రాయల్ సర్టిఫికెట్ తీసుకువచ్చిన ఉపాధ్యాయులకు కొత్త పాఠశాలలో పూర్తి నెల జీతం చేసుకునే లాగున ఎస్ టి ఓ లకు ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా కోరారు. డిటిఒ వెంకటేశ్వర్లు స్పందిస్తూ క్యాడర్ స్ట్రెంత్‌కు సంబంధించి సిఎఫ్ఎంఎస్ నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా వాటిని సవరించి సకాలంలో అందరికీ జీతాలు అందేలాగా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కిరణ్ కుమార్, సిద్దయ్య పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న కొండా సుబ్బయ్య

ఓట్ల అవకతవకలను సరిచేయాలి

ప్రజాశక్తి కడప అర్బన్

గత ఏడాది జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో ఓట్లు చాలావరకు అవకతవకలు చోటు చేసుకున్నాయని వాటిని సరిచేసి కొత్తవారికి ఓట్లు నమోదు చేసుకునేలా కృషి చేయాలని టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య కోరారు. బుధవారం తహశీల్దార్ శివశంకర్ రెడ్డికి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఓటు నమోదుకు ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా అందరికీ అర్థమయ్యే విధంగా సహకరించాలని కోరారు. అవకతవకలు జరగకుండా కఠినంగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో 47 డివిజన్ ఇన్‌ఛార్జి కొండెరెడ్డి జనార్దన్ రెడ్డి, రాష్ట్ర బీసీ సేల్ కార్యదర్శి కోవెలకుంట శ్రీనివాసులు, జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి, ఐటిడిపి రియాజ్ 22 డివిజన్ ఇన్‌ఛార్జి పి. శ్రీనివాసులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న హరిప్రసాద్

జగన్‌కు తొత్తుగా మారిన ముద్రగడ

ప్రజాశక్తి - కడప అర్బన్

కాపు బలిజల క్షేమం సంక్షేమన్ని గాలికి వదిలి జగన్‌కు భజన చేయడం పనిగా పెట్టుకున్న ముద్రగడ పద్మనాభం జగన్‌కు తొత్తుగా మాట్లాడాడని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరి ప్రసాద్ మండిపడ్డారు. ప్రజల్లో తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆకృత్యాలను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎండ గడుతుంటే ముద్రగడ ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. బుధవారం హరి టవర్స్ లో బలిజ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గోపిశెట్టి నాగరాజుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కాపులకు ఐదు శాతం రిజర్వేషన్ ఇచ్చిన చంద్రబాబుని విమర్శించడం తగదన్నారు. ఆర్థిక ప్రయోజనాల కోసం ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కాళ్ళ వద్ద కాపు ఉద్యమాన్ని తాకట్టు పెట్టిన ఘనత ముద్రగడదేనని ఆరోపించారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని కాపులకు ద్రోహం చేసిన జగన్ పై పోరాటం చేయాలని, లేకపోతే కాపు జాతిని క్షమించదని తెలిపారు. సమావేశంలో గంధం ప్రసాద్, మిరియాల నరసింహులు, దండు రవిశంకర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమిష్టిగా పనిచేయాలి

ప్రజాశక్తి- వల్లూరు

ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సమిష్టి కృషితో పనిచేసినప్పుడే విద్యార్థుల ఉత్తీర్ణత స్థాయి పెరుగుతుందని వల్లూరు ఎంఇఒ-2 విజయరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సి కార్యాలయంలో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలకు హాజరుకావాలని ప్రభుత్వ పథకాలు ప్రతి విద్యార్థికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేటర్ స్థాయి విద్యను అందించినప్పుడే విద్యార్థితో తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలపై మక్కువ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ లిల్లెమ్మ, ఉపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ఓబులేసు

ప్రజాశక్తి - పోరుమామిళ్ల టౌన్

వైసిపి నాయకుడని చెప్పుకుంటూ చీటీలు, అప్పుల పేరుతో సుమారు రూ.20 కోట్ల వరకూ ఐపి పెట్టిన లక్ష్మిశెట్టి ఓబులేసును బుధవారం పోరుమామిళ్ల సిఐ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ను కాశినాయన మండలం నరసాపురం పోలీసుస్టేషన్‌కు తరలించి విచారిస్తున్నట్లు సమాచారం. సుమారు 150 మందికి బాకీ ఉన్నట్లు తెలుస్తోంది. పోరుమామిళ్ల పోలీసులకు ఫోన్‌లో అందుబాటు రావడంతో ఓబులేష్‌ను అదుపులోకి తీసుకొని, నరసాపురం పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నట్లు సమాచారం. విచారణలో కేవలం తాను కే, 6 కోట్లు మాత్రమే అప్పులు ఉన్నానని చెప్పగా, బాధితులు మాత్రం రూ. 17 కోట్లు వరకు తీసుకున్నారని చెబుతున్నారు. తీసుకున్న రుణానికి ఒకొక్కరికీ రూ.5 నుంచి రూ.40 వరకు వడ్డీలు చెల్లిస్తున్నట్లు, అధిక వడ్డీలు కట్టేలేకనే ఐపి పెట్టినట్లు సమాచారం. పోలీసులు అతని బ్యాంక్ అకౌంట్ సమాచారం తీసు కుని, కంప్యూటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎవరెవరికి ఎంత చెల్లించాలనే వివరాలు తెలియాల్సి ఉంది. అధిక మొత్తంలో వడ్డీల రూపంలో చెల్లిస్తుండడంతో తాను ఆర్థికంగా నష్టపోయానని పోలీసులకు ఓబులేసు తెలియజేసినట్లు సమాచారం.

'ఉమ్మడి పౌరస్మృతి'పై బిజెపి కుట్ర

ప్రజాశక్తి - కడప

లా కమిషన్ తిరస్కరించిన 'ఉమ్మడి పౌర స్మృతి' పై బిజెపి కుట్ర చేయడం అత్యంత దారుణమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి పౌరస్మృతిని 21వ లాక్ మిషన్ తిరస్కరిస్తే బిజెపి తిరిగి ఇదే అంశాన్ని 22వ లా కమిషన్ ద్వారా అమలు చేసేందుకు కుట్ర పనినట్లు ఆరోపించారు. ఒకసారి భారత దేశ న్యాయాధికార సంస్థ పరిపూర్ణంగా యూనిఫామ్ సివిల్ కోడ్ పై స్పష్టమైన ఆదేశాలిస్తూ అవి అమలు కావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేయడం అత్యంత దారుణమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే వివాదాస్పదమైన ఉమ్మడి పౌరస్మృతిని తెరమీదికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. సమావేశంలో కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు.

వేములలో అత్యధిక వర్షపాతం

కడప : వేముల మండలంలో అత్యధికంగా 40 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకు నమోదైన వర్షపాతం వివరాలు.. కడపలో 2.0, చెన్నూరులో 3.2, చింతకొమ్మదిన్నె మండలంలో 2.2, ఖాజీపేటలో 2.6, సిద్ధవటంలో 5.2, బద్వేలులో 13.6, బి. మఠంలో 8.8, కాశినాయన మండలంలో 29.2, తలసపాడులో 35.4, పోరుమామిళ్లలో 2.2, బి కోడూరు లో 1.2, గోపవరంలో 2.4 మిల్లీ మీటర్లు నమోదైంది. మైదుకూరులో 35.6, జమ్మలమడుగు లో 7.2, కొండాపురంలో 14.4, మైలవరంలో 13.0, పెద్దముడియంలో 4.0, రాజుపాలెంలో 10.2, ప్రొద్దుటూరులో 0.6, ముద్దనూరులో 10.0, చాపాడులో 2.2, దువ్వూరులో 1.6, పులివెందులలో 12.0, సింహాద్రిపురంలో 4.4, లింగాలలో 2.2, తొండూరులో 9.6, వియన్ పల్లి లో 3.4, వేంపల్లి లో 27.6, చక్రాయపేటలో 7.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. జిల్లా వ్యాప్తంగా సగటున 9.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు.

ఇంటర్ పాఠ్యపుస్తకాలను ఉచితంగా ఇవ్వాలి

కడప అర్బన్ : పేద, మధ్యతరగతి విద్యార్థుల పట్ల బాధ్యత వహించి ఇంటర్ బోర్డు వారే పాఠ్యపుస్తకాలను ఉచితంగా ఇవ్వాలని పిడియస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న డిమాండ్ చేశారు. బుధవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆర్ట్స్ జూనియర్ కళాశాల ఎదుట విద్యార్థులుతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రచార ఆర్భాటంలో ఉన్నంత శ్రద్ధ, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఉచితంగా అందించాలన్న శ్రద్ధ శూన్యమాన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ఇవ్వడం లేదని చెప్పారు. ఇవి మార్కెట్లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఉన్న వాటిని కొనుగోలు చేసుకోవాలని ఇంటర్ విద్యా శాఖ ఆదేశాలు జారీ చేయడం సమంజసం కాదన్నారు. మార్కెట్లో ఇంగ్లీష్ మీడియం తెలుగు మీడియం అకాడమీ పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలతో కలిపి కొనాలంటే ప్రతి పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల పై రూ.3వేల నుంచి రూ.5 వేల భారం పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పిడియస్‌యు జిల్లా, నగర నాయకులు బాలు, గంగాధర్, ప్రవీణ్, శ్రీనివాసులురెడ్డి, గౌస్, బాబా ఫక్రుద్దీన్, హరి, భాస్కర్, రాహుల్, లక్ష్మీ నరసింహ, శివ పాల్గొన్నారు.

లెదర్ పార్క్ ఏర్పాటుకు వినతి

బద్వేలు : చర్మకారుల కోసం లెదర్‌పార్కు ఏర్పాటు చేయాలని వైసిపి నాయకులు గొడుగునూరు రాజశేఖర్, గొడుగునూరు ప్రతాప్, దళితనాయకులు ఓబయ్య, గొల్లపల్లె సుధాకర్ కోరారు. బుధవారం ఎపి లీడ్‌క్యాప్ డైరెక్టర్ కృష్ణామూర్తిని వారు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్‌లోని చెన్నంపల్లె పొలం సర్వే నంబర్ 5080లో 3.64 ఎకరాల ప్రభుత్వ భూమిలో లెదర్ పార్కు ఏర్పాటు చేసి బద్వేల్, గోపవరం, బి. కోడూరు మండలాల చర్మకారులకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈవిషయంపె లీడ్ క్యాప్ డైరెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ఎపి లీడ్‌క్యాప్ డైరెక్టర్‌ను సన్మానిస్తున్న వైసిపి నాయకులు

ఎంఇఒ-2గా రమాదేవి

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె

మండల విద్యా శాఖాధికారి -2గారమాదేవి బాధ్యతలు స్వీకరి ంచినట్లు ఎంఇఒ వెంకట్రా మిరెడ్డితెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ఎంఇఒ- 2 పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసిందని, ఇందులో భాగంగా కమలాపురం మండలం పెద్దపుత్తలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న రమాదేవి ఉద్యోగోన్నతిపై ఇక్కడికి వచ్చారన్నారు. మండలలో ఇద్దరు ఎంఇఒలు ఉండడం వల్ల పాఠశాలల పర్యవేక్షణ విద్యార్థులలో అకడమిక్ సామర్థ్యాలు పెంచడానికి వీలు పడు తుందన్నారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి పాటుపడతానని ఉపాధ్యాయుల సహకారంతో జిల్లా స్థాయిలో మండలంని మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

ప్రజాశక్తి-చెన్నూరు

ప్రభుత్వ పాఠశాలలోను బలోపేతం చేద్దామని ఎంఇఒ-2 సునీత పేర్కొన్నారు. బుధవారం ఆమెను యుటిఎఫ్ నాయకులు కలిసి డెయిరీ ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిం చడానికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ , మండల ప్రధాన కార్యదర్శి వీరనారాయ, అధ్యక్షులు శ్రీనివాసులు, డేవిడ్, వెంకటేశ్వరరెడ్డి, చిన్నపరెడ్డి పాల్గొన్నారు

26 నుంచి టైలరింగ్‌లో ఉచిత శిక్షణ

కడప : కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 26 నుండి 30 రోజులపాటు గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 18-45 సంవత్సరాల లోపు వయస్సు గల నిరుద్యోగ మహిళలు, ఉచిత శిక్షణను పొందేందుకు అర్హులని తెలిపారు. పూర్తి వివరాలకు 9440905478, 9985606866లలో సంప్రది ంచాలన్నారు. శిక్షణ పొందేందుకు దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. సదవకాశాన్ని గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుత్ ఎఇగా మేరీ షర్మిలరాణి

బద్వేలు : ఎపి ఎస్‌పిడిసిఎల్ పట్టణ ఎఇగా మేరీ షర్మిల రాణి నియమితులయ్యారు. బుధవారం ఆమె విద్యుత్ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవి చంద్రశేఖర్, బద్వేల్ రూరల్ ఎఇ చెన్నయ్య, అట్లూరు ఎఇ విజయ్ కుమార్, సిబ్బంది పూలమాలతో ఘనంగా సత్కరించారు. త్వరితగతిన విద్యుత్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

రేపు ఉద్యోగ మేళా

కడప అర్బన్ : జిల్లా ఉపాధి కార్యాలయం, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 23న ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లోని ఓ- బ్లాక్‌లో ఉన్నజిల్లా ఉపాధి కార్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఏ. సురేష్ కుమార్ తెలిపారు. ప్రముఖ కంపెనీలైన వినూత్న ఫెర్టిలైజర్ కంపెనీలో సేల్స్ రెప్రెజెంటేటివ్, నవత రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో లోడింగ్ అండ్ అన్ లోడింగ్ క్లర్క్స్,లు, వెహికల్ మెయింటెనెన్స్ సూపర్వైజర్స్(కేవలం పురుషులు మాత్రమే) పోస్టులకు ఉద్యోగ మేళానిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్హత ఇంటర్ లేదా ఏదైనా డిగ్రీ పాసై ఉండాలని పేర్కొన్నారు. వయస్సు 19 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. అర్హత ఆసక్తి గల మహిళా, పురుష అభ్యర్థులు ఉద్యోగ మేళాకు హాజరు కావాలని కోరారు. విద్యా అర్హతకు సంబంధించిన ధ్రువ పత్రాలు, ఫొటోలు తీసుకురావాల్సి ఉంటుందని తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాపై చర్యలు

ప్రజాశక్తి- వల్లూరు

అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ శంకర్‌రావు, ఎస్ఐ పెద్ద ఓబన్నలకు టిడిపి మండల ఇన్‌ఛార్జి లేబాక నాగేశ్వర్‌రెడ్డి బుధవారం వినతి పత్రం ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక వారికి అనుమతులు లేకపోయినా రాత్రి టిప్పర్లు ఇసుకను తరలిస్తున్నారని చెప్పారు. అక్రమ తరలింపుపై అధికారులు చర్యలు తీసుకోవాలంటూ వినతిపత్రం అందజేశామన్నారు. చర్యలు తీసుకోకపోతే తమ నాయకులు పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో తామే అడ్డుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు తాడిగొట్ల రాఘవరెడ్డి గడికోట సుధాకర్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, చిట్టిబాబు, నాగ సుబ్బారెడ్డి, ఓబులేష్ యాదవ్, సద్దాం హుస్సేన్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

- నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్య అకాడమిక్ క్యాలెండర్‌ను తప్పనిసరిగా ఉపాధ్యాయులు పాటించి ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ప్రతి విద్యార్థి పైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలని నగరపాలక కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఆదేశించారు. బుధవారం నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని ప్రధానోపాధ్యాయురాలు నాగమణి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుల ఉద్దేశించి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి అనేక సంస్కరణ చేపట్టిందని అందులో భాగంగా ప్రతి విద్యార్థికీ అవసరమైన అన్ని రకాల సామగ్రిని అందజేశామని చెప్పారు. ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడూ కృషి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా క్రమశిక్షణలో ఎటువంటి రాజీ కాకూడదని పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థికీ జగనన్న విద్యా కానుక అందజేయాలని చెప్పారు. పదవ తరగతి ఫలితాలను దృష్టిలో ఉంచుకుని, ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థి పై సబ్జెక్టు వారీగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. మనబడి నాడు నేడు, జగనన్న విద్యా కానుక బయోమెట్రిక్, ఉపాధ్యాయ, విద్యార్థుల హాజరు, జగనన్న గోరుముద్ద, టాయిలెట్ల నిర్వహణ తదితర అంశాల్లో ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులు సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువ ఉత్సవ్ వాయిదా

కడప అర్బన్ : నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో గురువారం చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ (సిబిఐటి) ప్రొద్దుటూరు లో నిర్వహించాల్సిన జిల్లా స్థాయి 'యువ ఉత్సవ్' కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కె.మణికంఠ ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి తేదీని త్వరలో ప్రకటిస్తామని, అంత వరకు గూగుల్ ఫారమ్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

భవిష్యత్తు కార్యాచరణకు రూపకల్పన

ప్రజాశక్తి - కడప

మాట్లాడుతున్న స్టెప్ సిఇఒ సాయి గ్రేస్

పదవ తరగతి త్వరగా స్థిరపడాలనుకునే విద్యార్థులు సానుకూల దృక్పథంతో, ఓర్పు సహనంతో వారికి తగ్గ జాబ్ ఓరియంటెడ్ కోర్సులు ఎంచుకొని భవిష్యతు కార్యాచరణ రూపొందించుకొని ముం దుకు సాగాలని స్టెప్ సిఇఒ సి. సాయి గ్రేస్ అన్నారు. జిల్లా యువజన సర్వీసుల శాఖ(స్టెప్)ఆధ్వర్యంలో బుధవారం 30 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సిసి ఆవరణలో వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్, సైబర్ క్రైమ్, దిశా యాప్, మహిళా అక్రమ రవాణా పై అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వి. బ్రహ్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు కెరీర్ గైడెన్స్ పై అవగాహనా పెంపొందించుకోవాలన్నారు. అనుకున్న లక్ష్యాలని సాధించడానికి ప్రణాళికాబద్ధంగా చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉంటారని చెప్పారు. క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీధర్ నాయుడు మాట్లాడుతూ ఇంటర్నెట్ ఆధారంగా నిర్వహించే వ్యక్తిగత, ఆర్థిక, భద్రత పరమైన నేరాలను సైబర్ నేరాలు అంటారు అని తెలిపారు. ఈ నేరాలకు పాల్పడేవారెవరో గుర్తించడం అత్యంత కష్టం అన్నారు. సైబర్ నేరాల పై యువత తప్పనిసరిగా అవగాహనా కల్గి ఉండాలన్నారు.

పోస్టల్ ఖాతాలు తప్పనిసరి

వల్లూరు : మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే పోస్టల్ ఖాతాలు తప్పనిసరి అని ప్రొద్దుటూరు పోస్టల్ సబ్ డివిజనల్ అధికారి సుశీల్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన వల్లూరు పోస్టాఫీసులో పోస్టల్ సిబ్బంది బిపిఎంలో , ఇడిఎంలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ పోస్టాఫీసలున్నాయని చెప్పారు. తమ గ్రామ పరిధిలో ప్రతి ఇంటికీ వెళ్లి మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ గురించి తెలియజేయాలన్నారు. రూ. వెయ్యి నుంచి రూ.2 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చున్నారు. కార్యక్రమంలో పోస్టుమాస్టర్ రమాదేవి,ఎంఎల్ఒ భాస్కర్, తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

కస్తూర్బా విద్యార్థులకు క్రీడా పోటీలు

అట్లూరు : స్థానిక కస్తూరిబా బాలికలు గురుకుల పాఠశాలలో బుధవారం ఎంఇఒ విలియంరాజు అధ్యక్షతను 4,5 తరగతుల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డివిజన్ స్థాయిలో బద్వేల్‌లో పోటీలుంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువులోనేగాక క్రీడల్లోనూ రాణించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ యాదవ్, దిలీప్ చక్రవర్తి, ఓబయ్య ప్రమీల, విద్యార్థులు పాల్గొన్నారు

అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం వల్ల మండలంలోని గిడ్డంగివారిపల్లె, బక్కన్నగారిపల్లెలో అరటి పంటలు నెలకూలాయి. బుధవారం ఉద్యానశాఖ అధికారులు దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించారు. మండలంలోని గిడ్డంగివారిపల్లె, బక్కన్నగారిపల్లె, టి.వెలమవారిపల్లె, తాళ్ళపల్లె ప్రాంతాల్లో రైతులు అరటిని సాగు చేశారు. వాతావరణం మార్పు వల్ల మంగళవారం రాత్రి ఒక్క సారిగా భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. దీంతో అరటి పంటలు నేలకొరిగాయి. అరటి రైతులకు భారీగా నష్టం వాటిల్లింది. రైతుల విన్నపం మేరకు ఉద్యానవన శాఖ అధికారి రెడయ్య ఆధ్వర్యంలో రైతు భరోసా, ఉద్యానశాఖ సిబ్బంది దెబ్బతిన్న అరటి పంటలను పరిశీలించారు. రైతుల వివరాలు సేకరించారు. అరటి రైతులు భారీగా నష్టపోయారని, ప్రభుత్వం ఆదుకునేలా చూడాలని అధికారులను కోరారు. 185 మంది రైతులకు సంబంధించి అరటి పంట 220 హెక్టార్లలో నష్టం జరిగినట్లు నివేదికను తయారు చేసినట్లు ఉద్యానశాఖ అధికారి రెడయ్య తెలిపారు. పంట నష్టం జరిగిన రైతులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకరావాలన్నారు. వర్షాకాలంలో రైతులు పలు జాగ్రత్తలు తీసుకొని పంటలను కాపాడు కోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, ప్రజాప్రతినిధులు, రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

దెబ్బతిన్న అరటి పంటను పరిశీలిస్తున్న ఉద్యానశాఖ అధికారి రెడ్డెయ్య

జీవాలకు నట్టల నివారణ మందు తప్పనిసరి

ప్రజాశక్తి - ముద్దనూరు

జీవాల ఆరోగ్యానికి నట్టల నివారణ మందు తాపించాలని పశు సంవర్ధక శాఖ జమ్మలమడుగు డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, పశు వైద్యాధికారి వాసా శ్రీనివాస అన్నారు. మండలంలోని పెనికలపాడు గ్రామంలో బుధవారం డిడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కొత్తపల్లి పశు వైద్యాధికారి వాసా శ్రీనివాస పశు విజ్ఞానబడి, సామూహిక నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు తాపించడం వల్ల నులిపురుగులు, బద్దెపురుగు, ఏలిక పాములను నివారించవచ్చన్నారు. పాడి రైతులకు, పశు యజమానులకు వైఎస్ఆర్ పశు బీమా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. రానున్న వర్షాకాలంలో ఆవులు, ఎద్దులు, గేదెలు, గొర్రెలు, మేకలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా టీకాలు వేయించాలన్నారు. సబ్సిడీతో గడ్డి గింజలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు, పశు యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

పశుబీమాపై అవగాహన కల్పిస్తున్న డిడి శ్రీనివాసులు

విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

నాయకులతో మాట్లాడుతున్న భూపేష్‌రెడ్డి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

టిడిపి అధికారంలోకి వచ్చేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ జమ్మలమడుగు ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి కోరారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో భవిష్యత్ గ్యారంటీపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ప్రవేశపెట్టిన 'భవిష్యత్తు గ్యారెంటీ' మినీ మేనిఫెస్టో రాబోయే రోజుల్లో ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి, ఏ విధంగా ముందుకు సాగాలి వంటి అంశాలపై కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా తనను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. టిడిపి నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారి సమస్యలు తీర్చే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రమేష్‌రెడ్డి, అంకాల్‌రెడ్డి, సంజీవ రెడ్డి, సేట్, బయపురెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ భారాలపై దశలవారీ పోరాటాలు

కరపత్రాలను విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

విద్యుత్ భారాలపై దశలవారీ పోరాటాలు చేసేందుకు సిద్ధమని సిపిఎం జమ్మలమడుగు కార్యదర్శి వీరనాల శివనారాయణ తెలిపారు. స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో బుధవారం విద్యుత్ సంస్కరణలపై కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా శివనారాయణ మాట్లాడుతూ గాలి, నీరు తర్వాత ప్రజలకు ప్రధాన మౌలిక సౌకర్యంగా విద్యుత్తు అనే విషయం రాజ్యాంగ నిర్మాతలు గుర్తించి, ఆదేశిక సూత్రాల్లో భవిష్యత్‌లో దేశ ప్రజలకు విద్యుత్తు సౌకర్యం లాభాలు లేకుండా, నష్టాలు లేకుండా 'విద్యుత్ బోర్డ్' ద్వారా అందించాలని 1948లోనే నిర్ణయించారన్నారు. అయితే ఇందుకు భిన్నంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2022 విద్యుత్ బిల్లు పార్లమెంటులో అప్రజాస్వామ్య పద్ధతిలో, అశాస్త్రీయమైన బిల్లును, ఆర్డినెన్స్ రూపంలో తీసుకొచ్చి దేశ ప్రజలపై రుద్దుతోందన్నారు. ఫిక్స్డ్ ఛార్జీలు, కస్టమర్ ఛార్జీ, సర్ చార్జీల పేరుతో, విద్యుత్ సుంకం అనే పేరుతో, సర్దుబాటు ఛార్జీలు వంటి అనేక రకాల అందమైన పేర్లు పెట్టి ప్రజల ప్రజాధనాన్ని దారిదోపిడీ దొంగల్లా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవమరిస్తున్నాయని తెలిపారు. ఇది ప్రజాధనాన్ని లూటీ చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని బొగ్గు గనులు వంటి ప్రకృతి సంపదనంతా అంబానీ, ఆదాని లాంటి కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేసి వారి నుండి బిజెపి ఎన్నికల నిధులు సమీకరించుకుంటోందని విమర్శించారు. ప్రజా చైతన్యాన్ని నీరుగార్చి పక్కదారి పట్టిస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా నెలల ఖర్చుల కోసం ప్రజల నుండి పలు రూపాల్లో వసూలు చేస్తున్నారన్నారు. స్వార్థపర పాలకులపై పోరాటానికి ప్రజా చైతన్యమే పరిష్కారం అన్నారు. కార్యక్రమంలో నాయకులు దాసు, ఆదాము, నరేంద్ర పాల్గొన్నారు.

ప్రభుత్వ వస్తువులను విక్రయిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల మోడల్ టౌన్‌లో భాగంగా జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు సంబంధించిన మెటీరియల్ (వస్తువులు)ను కొందరు ఆకతాయిలు అమ్ముకుంటున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి వినోద్‌కుమార్ తెలిపారు. స్థానిక అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి మంగళవారం కలెక్టర్ విజయ్‌రామరాజు అభివృద్ధి పనులపై సమీక్షాసమావేశం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంట్రాక్టర్లు పనుల మెటీరియల్ చోరీకి గురవుతోందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇందుకు ఆయన స్పందిస్తూ అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. ఆ మేరకు పలువురు గుజిరి షాప్ యజమానులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి, పులివెందుల అర్బన్ ఎస్‌ఐలు, హుస్సేన్, సత్య నారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి వినోద్ కుమార్

నేడు సిద్ధారెడ్డిపల్లెలో 'గడప గడపకూ'

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని సిద్ధారెడ్డిపల్లె గ్రామంలో గురువారం సాయంత్రం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిపి టి.లక్ష్మమయ్య తెలిపారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని, ప్రజలు సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తేవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది విధిగా పాల్గొనాలని ఎంపిపి కోరారు.

యోగాతో మానసిక ప్రశాంతత

- ఇన్‌ఛార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి షేక్ ఇంతియాజ్ అహ్మద్

ప్రజాశక్తి - కడప

జియోగాతో మానసిక ప్రశాతంత లభి స్తుందని ఇన్‌ఛార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి షేక్ ఇంతియాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం జిల్లా కోర్టు ఆవరణంలో అంత ర్జాతీయ యోగా దినోత్స వంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎస్.కవిత, జడ్జిలు ప్రసూన, నందిని, కె.భార్గవి, హేమశ్రవంతి, కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి. రాఘవరెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. **పోలీస్ పరేడ్ మైదానంలో.. కడప అర్బన్ :** పోలీసు పెరేడ్ మైదానంలో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా గురువులు ధ్రువ శేషారెడ్డి, హిమబిందు, ఎస్ఐ శ్రీని వాసులు పోలీసులకు యోగాలో పలు మెళుకువలు నేర్పించారు. కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్‌పి వి.కృష్ణారావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు వీరేష్, సోమశేఖర్ నాయక్, అన్ని విభాగాల పోలీసు అధికారులు పాల్గొన్నారు. కడపకు చెందిన యోగా గురువు అయ్యవారురెడ్డిని ఆయన శిష్యులు ఘనంగా సన్మానించారు. శిష్యులందరూ గురువుతో తమ అను భవాలను పంచుకున్నారు. **పోరుమామిళ్ల :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిత్తా రవిప్ర కాష్‌రెడ్డి, బ్రహ్మకుమారి సమాజ సిబ్బంది మల్లిక, జడ్‌పిటిసి ముత్యాల ప్రసాద్, స్పెషలాఫీసర్ చంద్రశేఖర్, ఎంపిడిఒ మౌలీశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జయసుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షులు సి.బాషా, రాజశేఖర్, గిరి ప్రణీతరెడ్డి పంచాయతీ కార్యదర్శి రాజీవ్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనూ యోగా కార్యక్రమం నిర్వహించారు. డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ సులోచన, జిల్లా పరిషత్ ఉర్దు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల రంగయ్య, యోగా విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. **బద్వేలు :** పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో రామకృష్ణ సేవాసమితి, రాచపూడి నాగభూషణం విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో యోగా గురూజీ అమరేంద్రనాథ్ ఆధ్వర్యంలో ఎన్‌సిసి, ఎఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు యోగాసనాలు చేశారు. కార్యక్రమంలో వాహనాల తనిఖీ అధికారి శేఖర్‌రావు, పతంజలి మహర్షి పాల్గొన్నారు. **కలసపాడు :** మండలంలో స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిత్తా ప్రభావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **చెన్నూరు :** స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణంలో యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్, ఎంపిడిఒ సురేష్, డిఎల్‌పిఒ మస్తాన్ వలి, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, సచివాలయ కన్వీనర్ శ్రీనివాస రాజు, ఎంపిటిసి చంద్ర, డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్) :** అవోపా ప్రొద్దుటూరు ప్రెసిడెంట్ గుండా పద్మనాభయ్య ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఉద్యానవనంలో యోగా క్లాసులు ఘనంగా నిర్వహించారు. యోగా గురూజీ మునిశేఖర్, ఆర్యవైశ్య సభ ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవీంద్రబాబు, అవోపా వైస్ ప్రెసిడెంట్ రవ్వా శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీ మురికి సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజా, వెంకట వరలక్ష్మి, సెక్రటరీ వెంకటసుబ్బయ్య, జాయింట్ ట్రెజరర్ పచ్చిపులుసు నరసింహారావు, జయం సురేష్‌బాబు, ఇసి సభ్యులు నూకల శ్రీనివాసులు, బచ్చు సుబ్రహ్మణ్యం, విద్యార్థులు, యోగా సాధకులు పాల్గొన్నారు. - స్థానిక మైదుకూరు రోడ్డులోని రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ సందర్భంగా యోగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. **పులివెందుల టౌన్ :** పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాలలో యోగా దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ అమల్ రాజ్, సిబ్బంది, విద్యార్థులు కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల యోగా గురువు పలు ఆసనాలను విద్యార్థులతో చేయించి, వాటి గురించి వివ రించారు. **జమ్మలమడుగు :** ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో శ్రీనివాస డిగ్రీ కళాశాలలో యోగా నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాస డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, ఆయుర్వేద వైద్యులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, కాంపౌండర్లు రాజారెడ్డి, పద్మావతి, యోగా శిక్షకులు లక్ష్మీరాజు, సునంద, తిరువెంగళమ్మ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **చాపాడు :** స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో అంతర్జాతీయ యోగా, అంతర్జాతీయ సంగీత దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ డాక్టర్ వి.జయచంద్రారెడ్డి, డైరెక్టర్ వి.లోహిత్‌రెడ్డి ప్రిన్సిపల్ బి.రవీంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **ముద్దనూరు :** స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు పద్మనాభరెడ్డి ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు మాధవరెడ్డి, యోగా టీచర్ రామ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు. **ఖాజీపేట :** ప్రశాంతమైన జీవితానికి మనసు, శరీరాన్ని స్థిరంగా ఉంచుకోవడం చాలా ముఖ్యమని రామచంద్ర మిషన్, కడప యోగా అధ్యక్షులు రామచంద్ర, విశ్వనాథ్ అన్నారు. హార్ట్ ఫుల్ యోగా ప్రోగ్రాం తరపున బీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాలలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీరం పాఠశాల కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి, ఛైర్‌పర్సన్ సరస్వతమ్మ, డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, ప్రిన్సిపల్ శ్వేతా పాల్గొన్నారు. **వేంపల్లె :** యోగా ద్వారా మానసిక ఆరోగ్యానికి ప్రయోజనం కలిగిస్తుందని డాక్టర్ స్వాతి సాయి పేర్కొన్నారు. శ్రీచైతన్య పాఠశాలలో, జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్కులో విద్యార్థులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులతో యోగా చేశారు. కార్యక్రమంలో ఎంపిపి లక్ష్మి గాయత్రి, ఎంపిటిసి రహంతుల్లా ఖాన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుల్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు రాజశేఖర్, ప్రాన్సిస్ రవికుమార్, జయపద్ర, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఓబులేసు, శ్రీచైతన్య పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** మానసిక ప్రశాంతత యోగతో సాధ్యమని జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి భార్గవి అన్నారు. యోగ దినోత్సవం సందర్భంగా కోర్టు ఆవరణలో ఆసనాలు వేయించారు. ఎల్‌ఐసి కార్యాలయంలో ఉచిత వైద్య పరీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో యోగా గురువులు రామకృష్ణారెడ్డి, లక్ష్మీరాజా, ఎల్‌ఐసి బ్రాంచ్ మేనేజర్, సిబ్బంది, పాల్గొన్నారు. **దువ్వూరు :** మండల పరిధిలోని అమృత్ సరోవర్ చింతకుంట చెరువు వద్ద యోగా దినోత్సవం సందర్భంగా చింతకుంట సర్పంచు కోగోటం వీరారెడ్డి, ఉపాధి హామీ ఎపిఒ రామచంద్రారెడ్డి, ఇసి విజయకుమార్, టెక్నికల్ అసిస్టెంట్ బాల మునయ్య, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి : అదనపు ఎంఇఒ

ప్రజాశక్తి - చాపాడు

మండల అదనపు విద్యాశాఖ అధికారిగా వి.వంశీకృష్ణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. లక్ష్మీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ అదనపు మండల విద్యా శాఖాధికారిగా నియమించబడ్డారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. చియ్యపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులుగా పని చేస్తున్న నరహరి శర్మ మైదుకూరు అదనపు విద్యాశాఖ అధికారిగా నియమితులయ్యారు. ఎంఆర్‌సి కార్యాలయంలో అదనపు ఎంఇఒ వి.వంశీకృష్ణను కలిసి ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.శ్యామ్‌సుందర్‌రెడ్డి సంఘ డైరీని అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఇఒలు వి.రవిశంకర్, వి.వంశీకృష్ణ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలన్నారు. శ్యామ్‌సుందర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల సర్వీసుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలన్నారు. చిన్న గురువలూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూర్య నారాయణ, ఎపి టిఎఫ్ మండల నాయకులు రాజారెడ్డి, మల్లిఖార్జున, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొండాపురం అదనపు ఎంఇఒగా కె.రామయ్య

కొండాపురం : విద్యాభివృద్ధికి కృషి చేస్తానని అదనపు ఎంఇఒ కె.రామయ్య తెలిపారు. విద్యాభివృద్ధికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానంలో భాగంగా ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థి పురోగతి తీరు ను తెలుసుకొనుటకు ఉపాధ్యాయ శాఖలో నూతన విద్యా శాఖ అధికారి-2ను ప్రవేశపెట్టారన్నారు. ఉత్తర్వుల్లో భాగం గా కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులుగా పనిచేస్తున్న కె.రామయ్యను విద్యాశాఖ అదనప అధికారిగా నియమించారు.

In the Court of X A.D.J Court: Tirupati
O.S.No.94/2022
P. Venkata Chalapathy Rep. by
Special G.P.A. V.Jayaprakash & Others
...Plaintiffs
V/s
Yellampalle Sudhakar Guptha
& 5 Others ..Defendants
Suit Summons to the Defendants D2
P.Subba Reddy S/o P.Subba Rami Reddy
R/o at Mariahgaripalli (V), Mantampapalle
Post, Ontimitta Mandal, Kodapa District.
పైదావా వాయిదా రెండవ ప్రతివాది అయిన సుబ్బారెడ్డి గారికి సమన్లు నిమిత్తము తేది. 17.07.2023న వాయిదా యున్నది. ఆ రోజు ప్రత్యక్షముగా కొని వకీలు ద్వారా కాని హాజరు అయి ఏవైనా ఆక్షేపణలు యున్నయెడల తెలుపుకోవలయును లేని యెడల పరోక్షముగా తీర్మాణించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
వాయిదా తేది. 17.07.2023
ఎన్.శ్రీనివాసరావు, యం.హేమసుందర్
న్యాయవాదులు, తిరుపతి

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, PRODDATUR
E.P.No. 57/2020
O.S.No. 299/2019
Pochana Dheeraj Kumar Reddy, S/o Late Bala Konda Reddy, Hindu, Business, 41 years, D.No.20/435, Modampalli Street, Proddaturu Town and Mandal, Kadapa District.
...Petitioner/D.Hr.
Vs
Reddi Bramham having died his Lrs 1 to 3.
1. Reddi Rukmini, W/o Late Reddi Bramham, Hindu, House Wife, 50 Years.
2. Reddi Praveen, S/o Late Reddi Bramham, Hindu, 26 years.
3. Reddi Harika, D/o Late Reddi Bramham, aged about 24 years, Hindu.
All are residing at D.No.26/844-6, BorugulaBatti Street, Arts College Road, Proddatur Town and Mandal, Kadapa District.
...Respondents/ J.Drs.
NOTICE
పై నంబరు E.P. పిటిషను షెడ్యూలు దాఖలా మొత్తము Send for కోరి పై నెంబరు E.P.ని రెస్పాండెంట్లు/J.Drs పైన పిటిషనరు దాఖలు చేసి ఉన్నాడు. అయితే రెస్పాండెంట్లు/J.Drs E.P. పిటిషను నందు నోటీసులు తీసుకొనక తప్పించుకుని తిరుగుచున్నారు.అయితే మీరు అందరూ రెస్పాండెంట్లు/J.Drs అయిన మీరు 27.06.2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైన అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకోవలనది. లేనిఎడల మీపరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.
వాయిదా తేది:27.06.2023
//By order of the Court//
N.KIRAN KUMAR, B.Com.,B.L., Advocate,
Proddaturu. Cell: 9441105042.

Union Bank of India (A Government of India Undertaking) బద్వేల్ బ్రాంచ్ (07321)
4/1294, నాలుగు రోడ్లు జంక్షన్, మార్కెట్ దగ్గర, పోరుమామిళ్ల రోడ్, బద్వేల్, వైఎస్ఆర్ కడప జిల్లా- 516227, ఆం.ప్ర. సంప్రదించండి: 08569-284046, ఇ-మెయిల్: ubin0807320@unionbankofindia.bank
సర్ఫేసి చట్టం క్రింద డిమాండ్ నోటీసు
టు,
1. శ్రీమతి కొట్టె పార్వతి (రుణగ్రహీత), భర్త సుబ్బరాయుడు, 30/123, అబ్బరతి స్ట్రీట్, బద్వేల్ , కడప -516227.
2. శ్రీ కొట్టె సుబ్బరాయుడు (సహ దరఖాస్తుదారు) తండ్రి సుబ్బరాయుడు, 30/123, అబ్బరతి వీధి, బద్వేల్, కడప - 516227
3. శ్రీ మాలేపాటి సురేంద్ర కుమార్ (హామీదారు), తండ్రి ఎం. వెంకట సుబ్బారావు, 11/1/900, మెయిన్ బజార్, పోరుమమ్మిల రోడ్, బద్వేల్, కడప -516227
డియర్ సర్/మేడం,
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద మీకు జారీచేసిన 03.03.2023 తేది నాటి నోటీసు బద్వేల్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిచే పంపబడిన నోటీసును మా వద్దగల మీ చివరిగా తెలిసిన చిరునామాలో మీ రుణ ఖాతా/లలోని బకాయిలను తిరిగి చెల్లించమని మిమ్మల్ని కోరుతూ పంపబడిన నోటీసు మీకుచేరలేదు. కావున సదరు డిమాండ్‌లోవి విషయాలను ఈ వార్తాపత్రికలో ప్రచురించబడుతున్నది. మీరు పొందిరు క్రెడిట్ వసతులు/ రుణ వసతులకు సంబంధించి 11.02.2023న ఎన్‌పిఏగా వర్గీకరించబడినది. వసతులను పొందుతున్న సమయంలో మీరు రుణ పత్రాలను నిర్వహించారు మరియు బ్యాంకు పేరున సెక్యూరిటి ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేసినారు. క్రెడిట్ వసతులు మరియు సెక్యూర్డు అసెట్స్ వివరాలు దిగువ విధంగా కలవు.

వసతి రకం	11.02.2023 నాటికి బాకీపడిన మొత్తం
ప్రాపర్టీ టర్మ్ లోన్ 073230100136524	రూ.2,91,380.00 + తదుపరి ఖర్చులు/ వడ్డీ @9.75% & పెనాల్ వడ్డీ @ 2%
మోర్ట్‌గేజ్ లోన్ 073230100121300	రూ.2,83,220.80 + తదుపరి ఖర్చులు/ వడ్డీ @11.65% & పెనాల్ వడ్డీ @ 2%

సెక్యూర్డు అసెట్: బద్వేల్ గ్రామ ఫీల్డ్, అబ్బరతి స్ట్రీట్, కడప వద్దగల డోర్ నెం.2-2-630, సర్వే నెం.1182/2బి లోగల 101.37చ.గ.లు లేదా 2.09 సెంట్ల విస్తీర్ణంతో శ్రీమతి కొట్టె పార్వతి వారిపేరునగల బిల్డింగ్‌తో నివాసిత సైట్ యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు
తూరు: పనుగాని గంగులయ్య & సింగంశెట్టి రామయ్య సైట్లు, పడమర: గనుమంతు బాలసుబ్బయ్య సైటు, ఉత్తరం: గనుమంతు శేషమ్మ, దోనర్ సైటు, దక్షిణం: షేక్ అల్లాబకాష్ సైటు
కావున, మీరు నెం.1& 2 రుణగ్రహీతగా మరియు మీరు నెం.3, హామీదారుగా పై పేర్కొన్న నోటీసులో నియమాలను అనుసరించి ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోపు మొత్తం రూ.5,74,600.80 లతో తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జీలతో చెల్లించుటకు మిమ్మల్ని కోరడమైనది. వాటిని పాటించులో మీరు విఫలం చెందితే, సెక్యూర్డు క్రెడిటర్ వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002లోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏదేని హక్కులను వినియోగించు అధికారం ఉంటుంది. చట్టంలోని సెక్షన్ 13(13) నియమాల ప్రకారం బ్యాంకు యొక్క ముందస్తు అనుమతి లేకుండా నోటీసు స్వీకరణ తేది నుండి పై పేర్కొన్న సెక్యూర్డు అసెట్స్‌ను బదిలీ చేయలేరు. సెక్యూర్డు అసెట్స్‌ను విడిపించుటకు అందుబాటులోఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నియమాలను దయచేసి గమనించగలరు. .
తేది: 21.06.2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : కడప. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి టి.లక్ష్మమయ్య

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి టి.లక్ష్మమయ్య కోరారు. స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలలో బుధవారం జగనన్న ఆణిముత్యాలు, విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, పౌష్టికాహారం, వసతిని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. పాఠశాలలు ప్రారంభం రోజే విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, దుస్తులు అందించడం జరుగుతుందన్నారు. పాఠశాలలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు. విద్యార్థులందరికీ జగనన్న విద్యా కానుక కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఒలు రవిశంకర్, వంశీకృష్ణ, పాఠశాల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

రేపు క్రీడా పోటీలు

ప్రజాశక్తి - చక్రాయపేట

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 23న 4,5 తరగతుల విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ రామచంద్రారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆధార్‌కార్డు, పాస్పోర్ట్ సైజు ఫొటో, స్టడీ సర్టిఫికెట్ తీసుకుని ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలు

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పది పాసైన బాలికలు ప్రవేశాలు పొందాలని ఆ కళాశాల తెలుగు అధ్యాపకులు చెరుకూరి శ్రీనువాసులు కోరారు. బుధవారం స్థానిక వైఎస్ఆర్ కాలనీలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు కళాశాల కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయన్నారు. తక్కువ ఫీజుతో విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించవచ్చన్నారు. బాలికల కోసం ఉన్నత పాఠశాలలోని జూనియర్ కళాశాలను ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసిందన్నారు. ప్రభుత్వ పథకాలు మంజూరవుతాయన్నారు. మంచి బోధన సిబ్బంది కళాశాలలో ఉన్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించేందుకు ముందుకు రావాలని కోరారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న చెరుకూరి శ్రీనివాసులు

నేడు వరదరాజస్వామి దేవస్థానం భూములకు వేలం

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని పెద్ద దుద్యాల గ్రామంలోని శ్రీ వరద రాజస్వామి దేవస్థానానికి సంబంధించిన భూములను గురువారం ఉదయం పెద్ద దుద్యాలలో దేవదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఇఒ రామచంద్రాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ముద్దనూరు లోని బొందలకుంట, కొలవలి, పెద్దదుద్యాల, తొండూరు, ప్రొద్దుటూరు, సింహాద్రిపురం (లోమడ) మండలాల్లోని దేవస్థానానికి చెందిన 130 ఎకరాలు భూములు వేలం వేయనున్నట్లు చెప్పారు. భూములు కౌలు కాలపరిమితి మూడు సంవత్సరాలు ఉంటుందన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు రూ.1000 ధారావత్తు చెల్లించాలన్నారు. దేవస్థానానికి అప్పులే, లావాదేవీలు ఉన్నవారు వేలం పాటలో పాల్గొనకూడదని ఆయన తెలిపారు.

క్రైం కార్నర్

జూదరులు అరెస్టు : నగదు స్వాధీనం

ప్రజాశక్తి -పులివెందుల రూరల్

పట్టణంలోని వెంకటాపురం సమీపంలో జూదమాడుతున్న ఎనిమిది మందిని అరెస్ట్ చేసినట్లు అర్బన్ ఎస్ఐ హుస్సేన్ తెలిపారు. అందిన సమాచారం మేరకు బుధవారం వెంకటాపురం సమీపంలో కంప పొదల్లో సిబ్బందితో దాడి చేశామన్నారు. జూదరుల నుంచి రూ.7,150 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

Union Bank of India (A Government of India Undertaking) ఎన్జీఓ కాలనీ బ్రాంచ్ (64190)
42-217-1, భాగ్యనగర్ కాలనీ, ఎన్‌జిఓ కాలనీ, వైఎస్ఆర్ కడప జిల్లా -516002
సంప్రదించండి: 08562-253111,
ఇ-మెయిల్: ubin0564192@unionbankofindia.bank
సర్ఫేసి చట్టం క్రింద డిమాండ్ నోటీసు
టు,
1. శ్రీ. డి విజయ కుమార్, తండ్రి సత్యనారాయణ, డోర్ నెం.42/337-30, భాగ్య నగర్ కాలనీ, కడప- 516002.
చిరునామా 2: 7/327, భాగ్యనగర్ కాలనీ, చిన్న చౌక్, కడప- 516002
2. శ్రీమతి దొరందుల కనకమ్మ (సహ-దరఖాస్తుదారు)
భర్త డి సత్యనారాయణ, 7/327, భాగ్యనగర్ కాలనీ, చిన్న చౌక్, కడప - 516002
3. శ్రీమతి మసనారు పుష్ప కుమారి (హామీదారు)
తండ్రి ఎం దేవదానం రావు, 107, హౌసింగ్ బోర్డ్ కాలనీ, గాంధీ నగర్ హై స్కూల్ సమీపంలో, ప్రకాష్ నగర్, యర్రముక్కపల్లి - 516004
డియర్ సర్/మేడం,
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద మీకు జారీచేసిన 31.05.2023 తేది నాటి నోటీసు ఎన్‌జిఓ కాలనీ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిచే పంపబడిన నోటీసును మా వద్దగల మీ చివరిగా తెలిసిన చిరునామాలో మీ రుణ ఖాతా/లలోని బకాయిలను తిరిగి చెల్లించమని మిమ్మల్ని కోరుతూ పంపబడిన నోటీసు మీకు చేరలేదు. కావున సదరు డిమాండ్‌లోవి విషయాలను ఈ వార్తాపత్రికలో ప్రచురించబడుతున్నది. మీరు పొందిరు క్రెడిట్ వసతులు/ రుణ వసతులకు సంబంధించి 29.05.2023న ఎన్‌పిఏగా వర్గీకరించబడినది. వసతులను పొందుతున్న సమయంలో మీరు రుణ పత్రాలను నిర్వహించారు మరియు బ్యాంకు పేరున సెక్యూరిటి ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేసినారు. క్రెడిట్ వసతులు మరియు సెక్యూర్డు అసెట్స్ వివరాలు దిగువ విధంగా కలవు.

వసతి రకం	29.05.2023 నాటికి బాకీపడిన మొత్తం
హౌసింగ్ లోన్ 641906650000016	రూ.3,90,304.24 + తదుపరి ఖర్చులు/ వడ్డీ @9.80% & పెనాల్ వడ్డీ @ 2%

సెక్యూర్డు అసెట్: బుద్ధయపల్లి, చిన్నచౌక్, కడప వద్దగల డోర్ నెం.38/150, సర్వే నెం.479/4, 479/5 & 479/6 లోని 193.60చ.గ.ల విస్తీర్ణం కలిగియున్న సహ-దరఖాస్తుదారు డి.కనకమ్మ వారిపేరునగల ఇంటితో నివాసిత సైటు మరియు సరిహద్దులు
తూరు: రాత, పడమర: డి.సత్యనారాయణకు చెందిన సైటు, ఉత్తరం: డి లక్ష్మి నర్సమ్మకు చెందిన సైటు, దక్షిణం: డి.సత్యనారాయణకు చెందిన సైటు
కావున, మీరు నెం.1& 2 రుణగ్రహీతగా మరియు మీరు నెం.3, హామీదారుగా పై పేర్కొన్న నోటీసులో నియమాలను అనుసరించి ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోపు మొత్తం రూ.3,90,304.24/- లతో తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జీలతో చెల్లించుటకు మిమ్మల్ని కోరడమైనది. వాటిని పాటించులో మీరు విఫలం చెందితే, సెక్యూర్డు క్రెడిటర్ వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002లోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏదేని హక్కులను వినియోగించు అధికారం ఉంటుంది. చట్టంలోని సెక్షన్ 13(13) నియమాల ప్రకారం బ్యాంకు యొక్క ముందస్తు అనుమతి లేకుండా నోటీసు స్వీకరణ తేది నుండి పై పేర్కొన్న సెక్యూర్డు అసెట్స్‌ను బదిలీ చేయలేరు. సెక్యూర్డు అసెట్స్‌ను విడిపించుటకు అందుబాటులోఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నియమాలను దయచేసి గమనించగలరు.
తేది: 21.06.2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : కడప. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా